క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన పలువురు మహిళలు, యువకులు సర్పంచ్ ఆకుల ఓదెలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు, పిడుగు శంకర్, ఎస్.ఎస్.అన్వర్, పిడుగు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని వెంకట్రావ్‌పల్లి గ్రామానికి చెందిన కొదురుపాక నిఖిల్, తరుణ్ స్మార్ట్, పవన్, ఆరవింద్, రాకేశ్ పస్నూర్ ఎంపీటీసీ చిందం మహేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షుడు రొడ్డ బాపు, నాయకులు బర్ల శ్రీనివాస్, కాటం సత్యం, గణపతి, తులసీరాం, బండారు సదానందం, ఉడుత శంకర్, సిద్ధం రాంనారాయణ, గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

రామగిరి: ఎన్నికల నిర్వహణకు సంబంధించి మంథని నియోజకవర్గంలోని మాస్టర్ ట్రెయినింగ్, సెక్టోరల్, పోలింగ్ అధికారులకు సోమవారం జేఎన్టీయూ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఆర్డీవో హనుమా నాయక్ తెలిపారు. మంగళవారం కూడా శిక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పలిమెల, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం తహసీల్దార్లు, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ సంతోష్ సింగ్ పాల్గొన్నారు.

బెస్ట్ సర్వీస్ నేషనల్ అవార్డుకు ఎంపిక

ధర్మారం: మండలకేంద్రానికి చెందిన ఎలగందుల అశోక్ 2022–23 సంవత్సరానికి గాను బెస్ట్ సర్వీస్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ధర్మారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా, వాసవీక్లబ్ ద్వారా సేవలందిస్తూ ప్రజల మన్నలను పొందిన అశోక్‌కు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు ఇల్ల రాధాకృష్ణ అవార్డు పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో తెలంగాణ బహుజన సాహిత్య అకాడమీ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్, రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం గౌతం, విజయలలిత, ఆర్గనైజింగ్ కార్యదర్శి బాదే వెంకటేశ్, సభ్యులు తాళ్లపెల్లి సురేందర్ గౌడ్, యాస మల్లారెడ్డి, మామిడిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

సుల్తానాబాద్: మండలకేంద్రంలోని పెన్షనర్ల భవనంలో రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామస్తులకు సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి కంటి పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమున్నవారికి సిఫార్సు చేశారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు దాసరి రాజన్న, కార్యదర్శి బాలకృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు రాజేంద్రప్రసాద్, లాడెన్, జగదీశ్వర్‌రావు, భూమయ్య, ఆసుపత్రి వైద్యులు శరత్‌బాబు, మూర్తి, ఆనంద్ బాబు, ఆప్తోపతి కల్పన, క్యాంపు కో ఆర్డినేటర్ మహేందర్, కౌన్సిలర్ సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

శివుడికి రుద్రాభిషేకం

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయంలో శివుడికి రుద్రాభిషేకం, పంచ్లాభిషేకాన్ని పారిశ్రామికవేత్త అల్లంకి శ్రీనివాస్ దంపతులు నిర్వహించారు. సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక పురాణం పఠనం, అనంతరం ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్తీకమాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ తెలిపారు. పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

అవగాహన పెంచుకోవాలి

జూలపల్లి: ఉపాధిహామీ పనులను సామాజిక తనిఖీ చేయడంలో డీఆర్పీలు అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో వేణుగోపాల్ రావు సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాల్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. గత 19 నెలల్లో చేపట్టిన రూ.5కోట్లకు సంబంధించి పనులపై నివేదిక తయారు చే యాలన్నారు. అంబుడ్స్‌మన్ శరత్, ఎంపీవో కి రణ్, ఏపీవో సదానందం, ఎస్ఆర్పీ సాయిలు, డీఆర్పీలు కుమార్, కె.రమేశ్, జె.రమేశ్, పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏలు, పాల్గొన్నారు.

అవార్డుతో మరింత బాధ్యత

సుల్తానాబాద్: ప్రజలకు సేవ చేసినందుకు గుర్తింపు లభించిందని రీజియన్ చైర్మన్ ఎల్లంకి రాజన్న అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో కేబినెట్ మీటింగ్ సందర్భంగా పలు జిల్లాల్లో ఉత్తమ సేవా పురస్కారాలను వాసవీ క్లబ్ గవర్నర్ కొండ చంద్రశేఖర్ అందించారని, అవార్డు తీసుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. పేదల కోసం క్లబ్ పని చేస్తుందన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు సతీశ్, రమాదేవి హరీశ్, రామిడి రవి, అల్లెంకి లింగమూర్తి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కలుషితమవుతున్న తాగునీరు

రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ ప్రధాన చౌరస్తాలో కార్పొరేషన్ మంచినీటి పైప్‌లైన్ ధ్వంసమై తాగు నీరు కలుషితమవుతోంది. దీంతో ప్రభావిత డివిజన్ ప్రజలు కలుషిత నీరు తాగి రోగాలబారిన పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్ మరమ్మతు చేసి తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని డివిజన్ వాసులు డిమాండ్ చేస్తున్నారు. – ఫెర్టిలైజర్‌సిటీ:



బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించాలి



రామగిరి: మేనిఫెస్టో కరపత్రాలను అందజేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



జూలపల్లి : కుమ్మరికుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రామగిరి: బీఆర్‌ఎస్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మ్యాదరబోయిన కుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని కల్వచర్లలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా వేణుగోపాలస్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు అందజేశారు. బీఆర్‌ఎస్‌ను ఆదరించి మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జాపతి శేఖర్, సింగిల్‌విండో డైరెక్టర్ సైండ్ల సత్యనారాయణ, నాయకులు కొలిపాక సత్తయ్య, రేండ్ల అశోక్, మల్యాల మోహన్, రాజు గౌడ్, రేండ్ల రమేశ్ పాల్గొన్నారు.

దాసరిని గెలిపించాలి

జూలపల్లి: అభివృద్ధి, సంక్షేమం నిరంతరం కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటువేయాలని సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్‌యాదవ్ కోరారు. మండలంలోని కుమ్మరికుంటలో పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గడప గడపకూ సంక్షేమ పథకాలు అదాయన్నారు. నాయకులు ఆంజయ్య, సతీశ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి శంకరమ్మ



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాజ్‌ఠాకూర్

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకురాలు పంజా శంకరమ్మ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శంకరమ్మ కాంగ్రెస్ నుంచి ఇటీవల బీఆర్‌ఎస్‌లో చేరారు. మళ్లీ ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. కొత్తకొండ లక్ష్మి, షాదిక, జగన్, లింగమూర్తి తదితరులు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో నెలకంటి రాము, పోలు దాసరి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

మంథని: మండలంలోని కన్నాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్ ఎన్నికల ప్రచార రథానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. వెంకటేశ్వరుడి ఆశీర్వాదంతో మంథనిలో బీజేపీ విజయం సాధిస్తుందనే ధీమా వ్యక్తం చేశారు. మహిళా మోర్చా మంథని, కమాన్‌పూర్ మండలాల అధ్యక్షురాలు మౌనిక, కృష్ణవేణి, రాష్ట్రకౌన్సిల్ సభ్యుడు సత్యప్రకాశ్, అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రావు, నాయకులు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

గోదావరిఖని: డ్రంకెన్‌లో డ్రైవ్‌లో పట్టుబడిన చంటి శ్రీకాంత్, హర్షన్ సాయిరాంకు ఐదురోజుల జైలుశిక్ష విధించినట్లు గోదావరిఖని ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ ముందు హాజరుపర్చగా ఇద్దరికి ఐదురోజుల జైలు విధించినట్లు పేర్కొన్నారు.

పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



సుల్తానాబాద్ : శ్రీరాములపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు



ముత్తారం : అడవి శ్రీరాంపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సుల్తానాబాద్: పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిరంతరం పని చేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంతోష్ రావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీరాములపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావుకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటా పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

అడవిశ్రీరాంపూర్‌లో ఇంటింటా ప్రచారం

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులు పంపిణీ చేశారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపునకు కృషిచేయాలన్నారు. ఆమెవెంట ఎంపీటీసీ దొడ్డ గీతా బాలాజీ, నాయకులు లక్కం ప్రభాకర్, నిమ్మతి సదయ్య, మూగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గొడ్డు రాజ కొమురయ్య యాదవ్ అన్నారు. మండలంలోని గంగారం, ఊశన్నపల్లెల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్న బీఆర్‌ఎస్‌కు ఓటువేసి దాసరి మనోహర్ రెడ్డిని మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ కనకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస, వార్డు సభ్యులు దామ రవి, గ్రామశాఖ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్, కొండాల్, బుచ్చయ్య, జీడీ రవీందర్, చంద్రమౌళి, ఓదెలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రత్యక్ష దాడులు సరికాదు



మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: మెదక్ పార్లమెంట్ సభ్యుడు, దుబ్బాక నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి మాదాసు రాంమూర్తి అన్నారు. సోమవారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొందరు ఓట్లకు బదులు కత్తులు, హింసను నమ్ముకుంటున్నారని విమర్శించారు. గుండాయిజం, రౌడీయిజంతో బెదిరించి ఎన్నికల్లో గెలవలేరని గుర్తుంచుకోవాలని అన్నారు. నాయకులు మూల విజయారెడ్డి, మురళీధర్‌రావు, రవీందర్, శంకర్‌గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక

ఓదెల: రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు మండల జెడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. చందన స్వర్ణపతకం, ఎల్ శరణ్య వెండి పతకాన్ని కైవసం చేసుకున్నారు.

సైకిల్ యాత్రలో యాదవరాజు

గోదావరిఖనిటౌన్: నేషనల్ యూత్ ప్రాజెక్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు చంబల్ గాంధీ డాక్టర్ ఎస్ఎన్. సుబ్బారావు వర్ధంతి సందర్భంగా ఈనెల 2నుంచి 28వరకు బాయిజీ శాంతి–సద్భావన సైకిల్ యాత్రను బీహర్‌లోని చంపారన్ నుంచి పాట్నా వరకు నిర్వహించారు. 13 రాష్ట్రాలకు చెందిన 35 మందితో 1850 కిలోమీటర్లు నిర్వహించినట్లు ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షుడు యాదవరాజు తెలిపారు. స్త్రీలను గౌరవించాలని, పర్యావరణాన్ని కాపాడాలని, గో సంరక్షణ జరగాలని సైకిల్ యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ప్రజలు బీఎస్పీకి మద్దతుగా నిలవాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: ప్రజాసేవ చేయాలన్న తపనతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఎస్పీకి మద్దతుగా నిలవాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష అన్నారు. పెద్దపల్లిలోని చీకురాయిరోడ్, చైతన్యకాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీతో కలిసి ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే మహిళా సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. నాయకులు ఎండీ రియాజ్, రామిళ్ల శారద, అజీం తదితరులున్నారు.

బహుజన రాజ్యం బీఎస్పీతోనే సాధ్యం

జూలపల్లి: బహుజనులకు అధికారం రావాలంటే బీఎస్పీకే ఓటు వేయాలని పార్టీ అభ్యర్థి దాసరి ఉష కోరారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కుమ్మరికుంట, జూలపల్లికి చెందిన వందమంది యువకులు, మహిళలు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్త పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ అఖిల, పార్టీ మండల అధ్యక్షుడు సీపెల్లి కొమురయ్య, నాయకులు మల్లేశం, రాజేశం, శ్రీనివాస్, మహేశ్, గణేశ్, సురేందర్, సుమంత్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అన్ని విధాలా అభివృద్ధి చేస్తా



రామగుండం : సన్మానిస్తున్న మహిళలు

యైటింక్లయిన్‌కాలనీ: లాభం కోసం కాకుండా ప్రజాసేవ కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అన్నారు. సోమవారం చేపట్టిన బస్తీబాట కార్యక్రమంలో భాగంగా యైటింక్లయిన్ కాలనీలోని 15,16 డివిజన్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అందరికీ అందుబాటులో ఉంటూ రామగుండాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. అంతకుముందు కాలనీకి చేరుకున్న సోమారపు సత్యనారయణకు కాలనీ ప్రజలు ఘనస్వాగతం పలికారు. 15వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రవినాయక్ సోమారపు సత్యనారాయణ సమక్షంలో పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య, రాజమణి, రవినాయక్, కృష్ణ, ప్రవీణ్, భిక్షపతి, వీరన్న, సురేశ్, సునీల్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బస్తీబాటకు విశేష స్పందన

రామగుండం: కార్పొరేషన్ ఒకటో డివిజన్‌లోని అబాది రామగుండం, టెంపుల్‌రోడ్, అంబేద్కర్ సర్కిల్ పరిధిలో సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ బస్తీబాట చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలి నుంచి శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయం వరకు వందలాది మంది అభిమానులతో భారీ ర్యాలీ చేపట్టి వ్యాపారులు, ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తనను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.

✦ నేడు మండల సర్వసభ్య సమావేశం

ఓదెల: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కునారపు రేణుకదేవి అధ్యక్షతన మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్తయ్య పేర్కొన్నారు.

సభను విజయవంతం చేయండి



గోదావరిఖనిటౌన్: నవంబర్ 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఎమ్మార్పీఎస్ తలపెట్టిన మాదిగ మహాగర్జన సభను విజయవంతం చేయాలని రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి యాసర్ల రాజ్‌కుమార్ (తిమోతి) పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, కుల బాంధవులు, మేధావులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. కోర్ కమిటీ సభ్యులు కొండ్ర శంకర్, నాయకులు ప్రేమ్‌కుమార్, ప్రవీణ్, మాచర్ల శ్రీనివాస్, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత మాటలు నమ్మొద్దు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

• పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

జంగ్ తెలంగాణ

సుల్తానాబాద్ : కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో జవహర్‌నగర్ మార్కండేయ కాలనీతో పాటు పలు కాలనీలకు చెందిన 200 మందికిపైగా కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. కర్ణాటకలో ఎన్నికల ముందు హామీలిచ్చి ఏ ఒక్కటి కాంగ్రెస్ అమలు చేయలేదని, అక్కడి ప్రజలే రాష్ట్రంలోని పలు జిల్లాలకు వచ్చి ఆందోళన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మితే భవిష్యత్తు అంధకారవుతుందని గుర్తుచేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ పాల రామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, ఎంపీపీ బాలాజీ రావు, మాజీ ఎంపీపీ ఐల రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక, సీనియర్ నాయకులు దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసేవారికే అవకాశమివ్వండి

పెద్దపల్లిరూరల్: పల్లెలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కే మరోసారి అవకాశమివ్వాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం మూలసాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. స ర్పంచ్ శంకరయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. దామోదరి సది, తిరుపతి, సాయి, శ్రీనివాస్, రాజేశం, భూమయ్య, శేఖర్, శ్రావణ్, సందీప్, మహేశ్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే అరిగోస పడుతాం

పాలకుర్తి: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్నివర్గాల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని, కాంగ్రెస్ దొంగమాటలను నమ్మితే అరిగోస పడతామని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బసంత్‌నగర్, పుట్నూర్, గుడిపల్లి, జయ్యారంలో సోమవారం ప్రజా అంకితయాత్ర నిర్వహించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేణుగోపాలరావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, నాయకులు సర్వర్‌పాషా, ఇంజపూరి నవీన్‌కుమార్, అల్లం రాజయ్య, తంగెడ అనిల్‌రావు, ముల్కల కొంరయ్య, ముత్యం సంతోష్, గద్వాల నరేశ్, గండికోట కుమార్, కాదాసు సంపత్, దేవీ లక్ష్మీనర్సయ్య, కొత్తకొండ శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం



ఎలిగేడు : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయరమణారావు

జూలపల్లి : అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని మాజీ ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. మండలకేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం దూళికట్ట సింగిల్‌విండో అధ్యక్షుడు పుల్లూరి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో వడ్కాపూర్, కుమ్మరికుంట, కోనరావుపేట నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వడ్కాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మీ, వార్డు సభ్యుడు, రమేశ్, సింగిల్‌విండో డైరెక్టర్ సమ్మయ్య, కొండయ్య ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు, ఓదెలు కుమ్మరి సంఘం అధ్యక్షుడు, ప్రవీణ్‌రావు, వెంకట్రావుతోపాటు యాభై మంది చేరారు. నాయకులు రవీందర్ రెడ్డి, లింగయ్య గౌడ్, నర్సింగం, రాజయ్య, సంపత్ పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: రానున్న ఎన్నికల్లో పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకలవ్లలకు చెందిన పెగడ రమేశ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. సర్పంచ్ రమేశ్‌తో పాటు నాయకులు సలేంద్ర రాజయ్య, రాములు, సంతోష్, నర్ల రాజయ్య, శ్రీనివాస్, శంకర్, గణేశ్, వినోద్, వెంకటేశ్, రాజేశం, రమేశ్, అంజి, రవి, ప్రసాద్, ప్రవీణ్, స్వామి, ధన్‌రాజ్, తదితరులున్నారు.

ఎలిగేడు: రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో పెద్దపల్లిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం మంచిరామి, ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నుంచి, ఓదెల మండలం గుంపులకు చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు శివపల్లిలో చింతకుంట విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యకర్తలు, నాయకులు పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బొట్టుపెట్టి ఓట్ల అభ్యర్థన



బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న దాసరి పుష్పలత

సుల్తానాబాద్: పట్టణంలోని సుగ్లాంపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సతీమణి దాసరి పుష్పలత ఇంటింటా మహిళలకు బొట్టుపెట్టి ఓట్లు అభ్యర్థించారు. సోమవారం కాలనీలో తిరుగుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి మద్దతు తెలిపి మరోసారి గెలిపించాలని కోరారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, కౌన్సిలర్ మమత, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు మేలు



మాట్లాడుతున్న కందుల సంధ్యారాణి

గోదావరిఖని: రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని రామగుండం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కందుల సంధ్యారాణి కోరారు. సోమవారం జీడీకే–2వ గనిలో కార్మికులను కలిసి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం జూపాక రాజయ్య, రాజేశంతో పాటు పలువురు పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఉపాధ్యక్షుడు ఆకుల హరీశ్, సాయివేణ సతీశ్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందజేత

గోదావరిఖనిటౌన్: ఉత్తమ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ నేషనల్ అవార్డు 2023 సంవత్సరానికి గాను పట్టణానికి చెందిన కొండ దామోదర్ అందుకున్నారు. ఈనెల 29 న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 6వ తెలంగాణ కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.